పుష్కరాలకు సీఎం రేవంత్‌రెడ్డి

అధికారులతో కలెక్టర్ రాహుల్‌శర్మ టెలీ కాన్ఫరెన్స్

భూపాలపల్లి రూరల్, మే 8: సరస్వతీ పుష్కరాలకు ముఖ్య అతిథిగా ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారని కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. పుష్కరాల విధులు, పనుల పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతీరాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో గురువారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. పుష్కరాలకు ముఖ్య అతిథిగా సీఎం వస్తున్నారని, తహసీల్దార్లు ప్రొటోకాల్ విధులు, ఎంపీడీవోలు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుధ్య పనులు పూర్తి చేసి శుభ్రం చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షించాలన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుంచి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, సమయం చాలా తక్కువ ఉన్నందున పనులను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతీ మాత విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డులు, ఉచిత అన్నదానం, ప్రతి అంశాన్ని పర్యవేక్షించేంకు నియమించిన అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఆక్షేపణీయం

కామిడి సతీశ్‌రెడ్డి

గణపురం, మే 8 : సమస్యలు పరిష్కరించాలని కోరితే సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలపై ఆరోపణలు చేయడం ఆక్షేపణీయమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులెవరూ సంక్షేమ పథకాలు ఆపిజీతాలు పెంచమనడం లేదన్నారు. కేవలం బకాయి పడిన డీఏలు ప్రకటించాలని, న్యాయబద్ధంగా దాచుకున్న జీపీఎఫ్ సొమ్ములే ఇవ్వాలని అడుగుతున్నారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు 14 నెలలుగా వారి బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారని, ఇప్పుడు ప్రభుత్వం మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరమన్నారు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే క్యాబినెట్ సబ్ కమిటీ, సీఎం జేఏసీతో సమావేశమై సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్ల పంపిణీ

వెంకటాపూర్, మే 8 : మండలంలోని నర్సాపూర్, జవహర్‌నగర్ గ్రామాల్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టార్పాలిన్ కవర్లు పంపిణీ చేశారు. వారం రోజుల క్రితం కురిసిన గాలివానకు ఇంటి పైకప్పులు కొట్టుకుపోగా బాధితులకు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య ఆదేశాల మేరకు అందజేశారు. కార్యక్రమంలో ములుగు రెడ్ క్రాస్ సోసైటీ సెక్రటరీ చుంచు రమేశ్, కోశాధికారి సిరుప సతీశ్, జిల్లా సభ్యులు మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ కారోబార్ చెవుల రాజయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT : GODAVARIKHANI
E.A. No. 220 of 2025
in
E.P. No. 125 of 2024
in
ARB No. 52 of 2017
Between:
M/s. Margadarsi Chit Fund Pvt.Ltd., Ramagundam Branch. ...Award Holder
AND
Ms. V. Laxmi & Others ...Jdrs
To
NOTICE
Jdr No. 5 GOGGELA SRINIVASA RAO, S/o. SAMMAIAH, R/o. Plot No. 813, Subhash Colony, Bhupalapalli.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 23.07.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S. Sanjay Kumar,** Advocate for Award-Holder
Godavarikhani.

నాన్ మైనార్టీ అడ్మిషన్లకు లక్కీ డిప్ పూర్తి

ములుగురూరల్, మే 8 : ములుగు మండలంలోని దేవగిరి పట్నం మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం నాన్ మైనార్టీ విభాగంలో 5వ తరగతిలో అడ్మిషన్‌లకు లక్కీ డిప్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్‌రెడ్డి తెలిపారు. ఆయన పర్యవేక్షణలో గురువారం అడ్మిషన్లకు లక్కీడిప్ నిర్వహించారు. నాన్ మైనార్టీ కోటాలో 20, బీసీ 10, ఎస్సీ 5, ఎస్టీ 3, ఓసి 2 సీట్ల చొప్పున లక్కీ డిప్ ద్వారా భర్తీ చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది
★నేను, **బసికె విజయ్‌కుమార్** S/o **బసికె రత్నం** నా యొక్క పాస్‌పోర్ట్ 2025 ఏప్రిల్ 20న లేబర్ కాలనీ నుండి భీలా వరంగల్‌కు వెళుతుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. నాపాస్‌పోర్ట్ నెం. **J5092952** గల పాస్‌పోర్టు ఎవరికి అయిన దొరికితే నా ఫోన్ నెం. **9849776722** లో సంప్రదించగలరని ప్రార్థన.
NTW-000

CHANGE OF NAME
I, **MOHAMMED KHAJA MOINUDDIN** S/o **MOHAMMED ABDUL KHADER** R/o H.No. 11-23-2007, LB Nagar, Near ZIA Masjid, Warangal, district,-506002, T.G. My name is Changed from **MOHAMMED ABDUL KHAJA MOINUDDIN** S/o MOHAMMED ABDUL KHADER to **MOHAMMED KHAJA MOINUDDIN** S/o MOHAMMED ABDUL KHADER for all purposes.

గోదాం కావలెను
★పెద్దవంగరలోని మన గ్రోమోర్ సెంటర్‌కు పర్మినెంట్ గోదాం కావలెను. 1500-2000 Sq.fts గలది పెద్దవంగర మేన్ రోడ్ పరిధిలో కావలెను. సంప్ర: 9121044072, 91001007590.
NTW-000

CHANGE OF NAME
★I, **MOHAMMED MUJEEBUDDIN** S/o **MOHAMMED ANWARUDDIN** R/o H.No.11-22-830/1, Madeena Street, L.B.Nagar, Warangal City & Dist., have changed my name from **MOHAMMED ABDUL MUJEEB** to **MOHAMMED MUJEEBUDDIN** S/o MOHAMMED ANWARUDDIN for all future Purposes.
NTW-17627

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★I, **MAMIDALA ANNAPURNA** (New Name) previously called **MAMIDALA ANNAPOOORNA** (Old Name), W/o **MAMIDALA PRAKASH,** R/o. H.No: 1-9-965, Postal colony, Near Adalath, Hanamkonda District,-5060002, T.G solemnly declare.
NTW-17628

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గోవిందరావుపేట : చల్వాయి జాతీయ రహదారి పక్కన నీటిలో ఉన్న ధాన్యం

ఏటూరునాగారం : కల్లం వద్ద ఆరబోసిన ధాన్యం చుట్టూ నిలిచిన నీళ్లు

ములుగు జిల్లాలో భారీ వర్షం

- తడిసిన ధాన్యం
- అకాల వానతో ఆందోళనలో రైతులు

ఏటూరునాగారం/ గోవిందరావుపేట/ ములుగు రూరల్, మే 8 : మలుగు జిల్లాలో గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. సుమారు గంట పాటు ఎడతెరిపి లేకుండా పడిన వానతో అన్నదాతలు ఆగం అయ్యారు. టార్పాలిన్ కవర్లు ధాన్యం రాసులపై కప్పినప్పటికి కింది ధాన్యంలోకి నీళ్లు చేరాయి. కొంత మంది రైతులు ఇంకా వరి కోత కూడా పట్టలేదు. కల్లాల్లో ఆరబోసుకున్న ధాన్యంపై టార్పాలిన్ షీట్లు కప్పినప్పటికీ పలు చోట్ల వరద పారి వడ్లు తడిసి పోయాయి. టార్పాలిన్ షీట్లపై ఉన్న నీటిని తొలగించుకుంటున్నారు. కాంటా అయిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు తరలించేందుకు సమయానికి లారీలు పెట్టకపోవడంతో పలు చోట్ల ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. ములుగు మండంలోని జంగాలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యం రాసులు, వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాల నుంచి రైతులు కోలుకునే సమయంలోనే వాన కురవడం రైతుల గుండెలపై పిడుగు పడినట్లు చేసింది.

ములుగు రూరల్ : జిల్లా కేంద్రంలోకురుస్తున్న భారీ వాన

సరస్వతీ పుష్కరాలకు పటిష్ట బందోబస్తు

మల్టీజోన్- 1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

అధికారులతో మాట్లాడుతున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

మహదేవపూర్ (కాళేశ్వరం), మే 8 : కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఎస్పీ కిరణ్‌ఖరేతో కలిసి కాళేశ్వరంలో పర్యటించారు. పరిసరాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, వీఐపీ ఘాట్ వద్ద భద్రతా చర్యలను పరిశీలించారు. భక్తుల క్యూలైన్లు, ప్రసాదం కౌంటర్లలో రద్దీ వివరాలను ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐజీ మాట్లాడుతూ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్‌రెడ్డి, సీఐ రామచంద్రరావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్సైలు తమాషారెడ్డి, పవన్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శుభకార్యానికి వెళ్లి వస్తూ..

- లారీ ఢీకొని వ్యక్తి మృతి
- బీఆర్ఎస్, ప్రజా సంఘాల నాయకుల ఆందోళన

మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

కాటారం, మే 8 : జాతీయ రహదారి 353(సీ)పై మండలకేంద్రంలో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు రోజుల క్రితమే కారు, లారీ ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడిన ఘటన మరువక ముందే గురువారం మళ్లీ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ధన్వాడ గ్రామానికి చెందిన తులిసేగారి రాజలింగు (59) గురువారం ద్విచక్ర వాహనంపై శుభకార్యానికి వెళ్లి కాటారం వైపు వస్తుండగా భూపాలపల్లి వైపు వెళ్తున్న ఇసుక లారీ ఎదురుగా వచ్చి చింతకాని క్రాస్ రోడ్డు వద్ద ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజలింగు తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారీ అయ్యాడు. జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడువలి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రమణతో పాటు స్థానికులు రోడ్డుపై బైఠాయించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్న ఇసుక లారీలను నియంత్రించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాటారం సీఐ నాగార్జునరావు, ఎస్సై అభినవ్, ట్రైనీ ఎస్సై గీతా రాథోడ్ సిబ్బందితో అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు, ఆందోళనకారులకు నచ్చజెప్పి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గీత తెలిపారు. డ్రైవర్ జితేంద్రరాయ్ కోసం గాలిస్తున్నారు.

రాజలింగు (ఫైల్)

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే జీఎస్ఆర్

రేగొండ, మే 8 : రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూ భారతి చట్టంపై మండలంలోని దమ్మన పేట, తిరుమలగిరి గ్రామంలో తహసీల్దార్ స్వేత, సత్యనారాయణస్వామి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కలెక్టర్, ఎమ్మెల్యే హాజరై రైతులు, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసినట్లు చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే సిబ్బంది సైతం ప్రతి దరఖాస్తును రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. డీటీ రజాక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య పాల్గొన్నారు.

అంతరాష్ట్ర చెక్‌పోస్టు తనిఖీ

వాజేడు, మే 8 : మండలంలోని చెరుకురు గ్రామంలోని జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర ధాన్యం తనిఖీ కేంద్రాన్ని గురువారం హైదరాబాద్‌కు చెందిన సివిల్ సప్లయ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు జిల్లా డీసీఎస్‌వో ఫైజల్ హుస్సేన్, డీటీ రామచందర్‌తో కలిసి తనిఖీచేశారు. అనంతరం ఛత్తీస్‌గఢ్ నుంచి అనుమతిలేకుండా ధాన్యం లారీలు వస్తే గుర్తించి వాటి వివరాలు తెలియజేయాలని సూచించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలను చేశారు.

సెల్ ఫోన్లు అప్పగింత

చిట్యాల, మే 8 : సీఈఐఆర్‌తో నాలుగు సెల్ ఫోన్లను పట్టుకొని బాధితులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. భూపాలపల్లికి చెందిన మేడిపల్లి కుమార్, చిట్యాలకు చెందిన గుండా తిరుపతి, అవినాశ్, నేరేడుపల్లికి చెందిన తుపాకుల రాజేందర్ ఇటీవల వేర్వేరు చోట్ల ఫోన్లను పోగొట్టుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు గుర్తించి గురువారం ఎస్సై శ్రావణ్ కుమార్, ప్రొబేషనరీ ఎస్సై హేమ బాధితులకు అందజేశారు.

హేమాచలుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మంగపేట, మే 8 : మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గురువారం స్వామి వారి తిరు కల్యాణ బ్రహ్మోత్సవ వేడుకలు మొదలయ్యాయి. భద్రాచలం దేవస్థాన అర్చక బృందం, మల్లూరు దేవస్థాన ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి సంప్రదాయం ప్రకారం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. పది రోజుల పాటు నిర్వహించే వేడుకలకు సాయంత్రం 6 గంటలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ, ఆళ్వార్ల తిరుమంజనం క్రతవులు నిర్వహించారు. ఏటూరునాగారం నుంచి మల్లూరు గుట్టకు ఏర్పాటు చేసిన బస్సు సర్వీస్‌ను ఈవో సత్యనారాయణ, ఉత్సవ కమిటీ బృందం ప్రారంభించారు. పూజల్లో ఈవో సత్యనారాయణ, ఉత్సవ కమిటీ బృందం, అర్చకులు రాజశేఖరశర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, దేవస్థాన సిబ్బంది సీతారాములు, సుధీర్ పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీ నియామకం

బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీని నియమించినట్లు ఈవో సత్యనారాయణ తెలిపారు. సభ్యులుగా యర్రంగారి సురేశ్, నాసిరెడ్డి నాగిరెడ్డి, పల్నాటి సత్యం, దామెర సారయ్య, మండవ రామకృష్ణ, పూజారి నరేందర్, వేమా రవి, చందర్లపాటి శ్రీనివాసరావు, కాటబోయిన నర్సింహారావు, చప్పిడి వెంకటేశ్వర్లు, బోడ బొర్రయ్య, బొడ్డు సుధాకర్, పాయం అనిత నియామకమయ్యారన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసేంతవరకు కమిటీ కొనసాగుతుందని ఆయన వివరించారు.

పోలీసులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

భూపాలపల్లి రూరల్, మే 8 : పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఎస్పీ ప్రత్యేక చొరవతో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వైద్యుల సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, సీఐలు నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రత్నం నగేశ్, శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య, సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి పేరుతో ఆగం చేయొద్దు

గ్రీన్‌ఫీల్డ్ హై వే భూ నిర్వాసిత రైతుల ఆవేదన

మొగుళ్లపల్లి, మే 8 : తమ భూముల్లో నుంచి వెళ్తున్న గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేకు తాము వ్యతిరేకం కాదని, భూములివ్వడానికి సిద్ధంగా ఉన్నామని, తగిన నష్ట పరిహారం ప్రభుత్వం ఇవ్వడం లేదని మండల భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వారు మాట్లాడుతూ.. హైవే నిర్మాణానికి తాము ఒప్పుకున్నట్లు అధికారులు చెప్పడం విడ్డురంగా ఉందని, పరిహారం తేలే వరకు సర్వే చేయడానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. పలుమార్లు భూముల విషయమై అధికారులకు తమ అభ్యంతరాలు తెలిపామని, తమ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. తమకు జీవనాధారమైన భూమిని కోల్పోతుంటే ఆదుకోవాల్సిన వారు పట్టించుకోవడం లేదన్నారు. మండలకేంద్రంలో కేవలం ఒకరిద్దరు రైతులు మాత్రమే తమ భూముల్లో ఒప్పుకున్నారని, ఎక్కువ శాతం రైతులు ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని తిరస్కరించినట్లు తెలిపారు. పరిహారం పెంచేదాక పనులు జరగనివ్వమని, ఎకరాకు రూ.40లక్షల పరిహారం ఇస్తేనే గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణ పనులకు భూములిస్తామని అధికారులకు తేల్చి చెప్పినట్లు వారు తెలిపారు. బాధిత రైతులు మోరే రవీందర్‌రెడ్డి, అడ్డూరి రాజేందర్, అరికాంతపు కృష్ణారెడ్డి, గుండా భిక్షపతి, కొల్లూరు స్వప్న, గుర్రపు సునందరెడ్డి, మోరే పద్మ, బోయిని కుమార్, బండారి శ్రీనివాస్, బండారి కొమురయ్య, మౌనిక, మోరె అనూష తదితరులు ఉన్నారు.

మహిళా క్యాంటీన్‌ను పరిశీలించిన సెర్ప్ డైరెక్టర్

కాటారం, మే 8 : మండలంలోని కొత్తపల్లిలో మహిళా క్యాంటీన్, మండలకేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రాలను సెర్ప్ నాన్-ఫామ్ (వ్యవసాయేతరస్థితి) స్టేట్ డైరెక్టర్ జాన్సన్ గురువారం పరిశీలించారు. రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ద్వారా వివిధ పథకాల కింద అందిస్తున్న ఉపాధి అవకాశాలను స్వశక్తి సంఘాల మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కుట్టు శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చెందిన యూనిఫామ్‌ను కుడుతున్న మహిళలతో మాట్లాడారు. నాణ్యత, సకాలంలో యూనిఫామ్స్ కుట్టి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలన్నారు. కార్యక్రమాల్లో డీపీఎంలు రవి, నారాయణ, ఏపీఎం లవకుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పర్జానాబేగం, సీసీలు స్వర్ణలత, రతన్ సింగ్, లక్ష్మణ్, లక్ష్మి, విజిత, ఎంఎస్ఏ స్వప్న, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్

కృష్ణకాలనీ, మే 8 : జిల్లాలోని క్రీడాకారులు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ అన్నారు. శిక్షణ శిబిరాల కోచ్‌లకు గురువారం ఆయన క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిఏటా వేసవిలో ఉచితంగా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, కోచ్‌లను సైతం నియమిస్తున్నదన్నారు. క్రీడాకారులు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం క్రీడా శిబిరాలకు వెళ్లి క్రీడల్లోని మెళకువలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు, కార్యాలయ సిబ్బంది శివసాగర్, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

తూకం వేసిన వడ్లను త్వరగా తరలించాలి

మల్హార్, మే 8 : తూకం వేసిన వడ్లను వెంటనే మిల్లులకు తరలించాలని డీసీవో వాల్యానాయక్ సహకార సంఘం సిబ్బందికి సూచించారు. మండలంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో తాడిచర్ల, మల్లారం, ఎడ్లపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సుచనలు చేశారు. తూకం అయిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించి ట్రక్ షీట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి తెలిపారు.

దళారులకు ధాన్యం అమ్మొద్దు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

మొగుళ్లపల్లి, మే 8 : రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని పర్లపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించడం వల్ల రైతులు లబ్ధి చేకూరుతుందని, అంతేకాకుండా బోనస్ కూడా వస్తుందన్నారు. కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సుభాష్ చంద్ర బోస్, డీఆర్డీఏ జిల్లా అధికారి సోమయ్య, ఏపీఎం అంబాల రవి వర్మ, మండల సమాఖ్య కార్యదర్శి రెళ్ల సునీత, సీసీలు బత్తిని శ్రీనివాస్, ప్రవీణ్, బాబురావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం

మంగపేట, మే 8 : మండలంలోని నర్సింహసాగర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బెల్లి కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉడుగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి రూ.41వేలు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మండల యూత్ నాయకుడు గౌని రమేశ్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రేసు రమేశ్, గ్రామ యూత్ అధ్యక్షుడు పానుగంటి లవణ్, అంతటి వెంకటేష్, పోగు ఆదినారాయణ, జిగట శ్రీనివాస్, అన్నాల వెంకన్న, రాసకొండ వెంకన్న, కాంద్రు వెంకటేశ్వర్‌రావు, నైనారపు కేశవులు, జాగటి నర్సయ్య, జిగట నాగయ్య, తడికల సతీశ్, బొనగాని కుమారస్వామి, రేసు యాకన్న పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల, మే 8 : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. అందుకుతండా గ్రామ శివారులో గురువారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన కాసాని రవి ఇసుక రవాణా చేస్తుండగా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని